

## పోలీస్ జాగిలానికి చిక్కిన.. గంజాయి బ్యాగ్

- 4కిలోల గంజాయి స్వాధీనం
- కాజీపేట రైల్వేస్టేషన్ లో సంఘటన
- చాకచక్యంగా పట్టుకున్న రైల్వే పోలీసులు

2లో..

# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 111
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
జనవరి 21, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net







# పేరుకే బ్రాండెడ్.. అమ్మేది డూప్లికేట్

- పరకాల పట్టణంలో ఘరానా మోసం
- విచ్చలవిడిగా నాసిరకం విద్యుత్ ఉపకరణాల విక్రయం
- అద్దూ, అదుపూ లేకుండా సాగుతున్న వ్యాపారం
- కోట్లు గడిస్తున్న దుకాణదారులు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నేడు విద్యుత్ లేనిదే రోజు గడవని పరిస్థితులు నెలకొన్నాయి. పూరి గుడిసె నుంచి పెద్ద పెద్ద భవంతుల వరకు.. నిరుపేద నుంచి కాలికి మట్టి అంటకుండా తిరిగే ధనవంతుల వరకు ప్రతి ఒక్కరికీ విద్యుత్ ఏదో రకంగా ఉపయోగపడుతూనే ఉంది. ఇదే పరకాల పట్టణంలోని కొంతమంది అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. బ్రాండెడ్ పేరుతో నాసిరకం విద్యుత్ ఉపకరణాలు విక్రయిస్తూ కోట్లు గడిస్తున్నారు. రైతులకు ఉపయోగపడే మోటర్లు, స్టార్టర్లు, విద్యుత్ వైర్లు, స్విచ్ లు, వాటర్ హీటర్లు, బ్రేకర్లు ఇలా కాదేది డూప్లికేట్ కు అనర్హం అన్నట్లుగా అక్రమ దందా కొనసాగిస్తున్నారు. అచ్చం కంపెనీ వస్తువుల మాదిరిగానే లేబుల్, ప్యాకింగ్, కలర్ తోపాటు ఐఎస్ఐ మార్క్ ఉండడంతో అమాయక ప్రజలు అసలు వస్తువులుగా భ్రమించి కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు. కొనుగోలు చేసిన రెండు మూడు రోజులకే అవి కాలిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఇదేమిటని దుకాణ దారుడిని ఎవరైనా ప్రశ్నిస్తే కాలిపోయిన పరికరాన్ని కంపెనీకి పంపించి కొత్తది తెప్పిస్తానంటూ సాకులు చెప్పడం పరిపాటిగా మారింది. అయితే నాసిరకం విద్యుత్ ఉపకరణాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా పట్టించుకునేవారే కరువయ్యారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. - వరంగల్ వాయిస్, పరకాల

వివరాలు2లో..



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- గ్రామ సభల్లోనే ఎంపిక
- కలెక్టర్ ప్రావీణ్య

8లో..

## ఇది నిరంతర ప్రక్రియ..

- సంక్షేమ పథకాలపై అపోహలొద్దు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- 11, 47, 61 వ డివిజన్లలో వార్డు సభలు







## 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం మాయం?

- రామన్నపేటలో చౌకడిపో సీజ్




2లో..



# పేరుకే బ్రాండెడ్.. అమ్మేది డూప్లికేట్

- పరకాల పట్టణంలో ఘరానా మోసం
- విచ్చలవిడిగా నాసిరకం విద్యుత్ ఉపకరణాల విక్రయం
- అడ్డూ, అదుపూ లేకుండా సాగుతున్న వ్యాపారం
- కోట్లు గడిస్తున్న దుకాణదారులు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలో నకిలీ ఎలక్ట్రికల్ ఉపకరణాలు విక్రయించే ముఠా రెచ్చిపోతోంది. వారి దందా మూడు మోటర్లు..ఆరు స్విచ్ లు అన్న చందంగా సాగుతోంది. నాసిరకం విద్యుత్ ఉపకరణాలతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిసినప్పటికీ అక్రమార్జనకు అలవాటు పడిన దుకాణ దారులు వాటినే విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము వెనకేసుకుంటున్నారు. తక్కువ ధరకు దొరుకుతుందని ఎవరైనా కొనుగోలు చేస్తే రెండు రోజులకే అది కాలిపోవడంతో వినియోగదారులు లబోదిబోమంటున్నారు. నిత్యం లక్షల్లో జరుగుతున్న ఈ వ్యాపారంలో దుకాణదారులు పెద్ద మొత్తంలో పన్నులు ఎగ్గొటడం ద్వారా ప్రభుత్వానికి తీరని నష్టం జరుగుతోంది.

### లేబుల్ ఒక్కటే..

ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత్ ఉపకరణాలకు తప్పకుండా ఐఎస్ఐ మార్క్ ఉండాల్సిందే. దానిని కూడా అక్రమార్కులు డూప్లికేట్ చేసి తమ దందాను నిర్వహించడం విడ్డూరంగా ఉంది. కొన్ని ఎలక్ట్రికల్ షాప్ యజమానులు కాపీ రైట్ చట్టాన్ని ఉల్లంఘించి బ్రాండెడ్ కంపెనీల పేరుతో డూప్లికేట్ ఎలక్ట్రికల్ వస్తువులను విక్రయిస్తున్నారు. అచ్చం కంపెనీ వస్తువుల మాదిరిగానే లేబుల్, ప్యాకింగ్, కలర్ తోపాటు ఐఎస్ఐ మార్క్ ఉండడంతో అమాయక ప్రజలు వాటిని కంపెనీ వస్తువులుగా భావించి కొనుగోలు చేస్తున్నారు. కంపెనీ విద్యుత్ ఉపకరణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా డూప్లికేట్ వాటిని రూపొందించి పెద్ మొత్తంలో విక్రయాలు సాగిస్తున్నారు.

### అన్నీ నాసిరకమే..

స్టార్టర్లు, వైర్లు, మోటార్లు, స్విచ్ లు, వాటర్ హీటర్లు, బ్రేకర్లు, పైపులు ఇలా కాదేది డూప్లికేట్ కు అనర్హం అన్నట్లుగా పరకాల పట్టణంలో వ్యాపారం సాగుతోంది. పరకాల పట్టణంతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అచ్చం ఓరిజినల్ ఉపకరణాల మాదిరిగానే ఉన్న డూప్లికేట్ ఉపకరణాలను కొనుగోలు చేసి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. వ్యవసాయ బావులనుంచి నీటిని తోడేందుకు ఉపయోగించే మోటర్లు సైతం నాసిరకం కావడంతో రైతన్నల లబోదిబోమంటున్నారు. ఇటీవల కొందరు వినియోగదారులు నాసిరకం ఉపకరణాల నిగ్గు తేల్చే పని పట్టారు. పలు దుకాణాల్లో వస్తువులను పరిశీలించారు. అందులో కొన్ని కంపెనీలకు సంబంధించిన డూప్లికేట్ ఎలక్ట్రికల్ సామగ్రి అమ్ముతున్నట్లు గుర్తించారు. ఇలాంటి వస్తువులను అమ్మి లక్షల దండుకున్న యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే నాసిరకం విద్యుత్ ఉపకరణాలతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం మాయం?

- రామన్నపేటలో చౌకడిపో సీజ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తహసీల్దార్ కార్యాలయ పరిధి రామన్నపేటలోని ఒక చౌక ధరల దుకాణం నుంచి 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం మాయం అయినట్లు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు సోమవారం టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఆర్ఐలు రామన్నపేటలోని పలు చౌక డిపోల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి రాత్రి పొద్దు పోయే వరకు ఈ తనిఖీలు సాగాయి. అధికారులు తనిఖీకి వచ్చిన సమాచారాన్ని డీలర్లకు అందజేయడంతో వారు వచ్చి చౌక డిపో తాళం తీసి వారికి కావాల్సిన సమాచారాన్ని అందించారు. అయితే బైపాస్ రోడ్డులోని దుకాణం నెంబర్ 4317051 కు చెందిన డీలర్ మాత్రం రాకపోవడంతో ఇక్కడి నుంచే పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టినట్లు అధికారులు గుర్తించారు. అదే విధంగా సదరు చౌక డిపోలో ఎలాంటి బియ్యం నిలువలు కూడా లేకపోవడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీంత సదరు దుకాణాన్ని సీజ్ చేవారు. ఆర్ఐ సంతకం చేసిన కాగితాన్ని తలుపులు తీయకుండా అంటించారు. అంతేకాకుండా గతంలో ఉన్న తాళం పైన మరో తాళం వేశారు. దీంతో అధికారుల అనుమతి లేకుండా చౌక డిపో తీయకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. చౌక డిపో నుంచే 70 క్వింటాళ్ల బియ్యం మాయం కావడం నగరంలో చర్చనీయాశంగా మారింది. ఈ విషయపై వివరాలు తెలుసుకునేందుకు వరంగల్ ఆర్ఐకి ఫోన్ చేసినా స్పందించలేదు.

# పోలీస్ జాగిలానికి చిక్కిన.. గంజాయి బ్యాగ్

- 4కిలోల గంజాయి స్వాధీనం

**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని రహస్య ప్రదేశంలో రవాణాకు సిద్ధంగా ఉంచిన నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే.. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీంకు మంగళవారం ఉదయం సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్ లోని ప్రయాణికులతో పాటు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఫ్లాట్ ఫారం 1 చివర వరంగల్ వైపు ప్రయాణికులు కూర్చుండే బల్ల కింద రహస్యంగా భద్రపర్చిన బ్యాగ్ వద్దకు వచ్చిన పోలీస్ జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్ ను తెరిచి చూశారు. అందులో నాలుగు కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ తనిఖీల్లో ఇన్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివకేశవులు, ఆర్ఎస్ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామ సభలో సీపీ

- వృద్ధురాలి యోగక్షేమాలు తెలుసుకున్న అంబర్ కిశోర్ ఝూ

**వరంగల్ వాయిస్, క్రైం :** నగరంలోని వివిధ డివిజన్లలో మంగళవారం ప్రారంభమైన వార్డు సభల్లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పాల్గొన్నారు. 22వ డివిజన్ తో పాటు దామెరలో సీపీ పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్టేవాడ ఇన్ స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు. వరంగల్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ సభకు హాజరైన సీపీ ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించిన అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో ఎదురైన వృద్ధురాలి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తనకు పింఛన్ రావడం లేదంటూ సదరు వృద్ధురాలు సీపీకి విన్నవించుకోగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు.

### స్కీంలతో జర భద్రం..

రకరకాల వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ప్రజలకు సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్ళు రోజుకో కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుంచి డబ్బును దోచేస్తున్నారన్నారు. ఎవరైన ఇలాంటి స్కీంల ద్వారా మోసపోయినట్లు భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్కుగాని లేదా https://www.cybercrime.gov.in అనే వెబ్ సైట్ లో కానీ సమీప పోలీస్ స్టేషన్లో కాని ఫిర్యాదు చేయాలన్నారు. ఆలాగే సైబర్ నేరాల బారీన పడిన బాధితులు కమిషనరేట్ పరిధిలో సైబర్ సెక్యూరిటీ అధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లోనైనా ఫిర్యాదు చేయవచ్చని సీపీ వెల్లడించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, జనవరి 21, 2025

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తాం

➲ పరకాల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్




**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మొదటి రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల అమలుకు 5,6,7,8,18,19,20 వార్డు సభలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చూస్తామని ఇది నిరంతర ప్రక్రియని రేషన్ కార్డుల పేరు లేని వాళ్లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ, కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ ఎండీ షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల తహసీల్దార్ ఎ.వెంకట భాస్కర్, ఆర్ఐ దామోదర్, అగ్రికల్చర్ ఏఈఓ శైలజ, మున్సిపల్ ఆర్ఓ రఘు, మున్సిపల్ ఆర్ఐ రవి, మెప్మా టీఎంసీ-టీ సతీష్, హెల్త్ డిపార్ట్ మెంట్ సిబ్బంది, ఆర్పీలు, వార్డు ఆఫీసర్స్, అలాగే ఏడు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై మంగళవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డు యాదవ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వార్డు సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న కానీ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగిన నా టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేశారు. ఈ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం వార్డు గ్రామసభలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఏ ఒక్కరు కూడా అవినీతికి పాల్పడకుండా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంగోత్ అరుణ, కౌన్సిలర్లు, మంచాల రామకృష్ణ, రవీందర్, సుధీర్, శ్రీలత, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తో పాటు వివిధ శాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** టీబీఎన్ఆర్కేఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గారిపెల్లి చంద్రం పిలుపు మేరకు ఫిబ్రవరి 3న టి.అంజయ్య భవనంలో లేబర్ కమిషనర్ వినోద్ కు వినతిపత్రం అందజేసే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలో ఉన్న అసంఘటిత కార్మికులు 10 రంగాల కార్మికులు లక్షలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. లేబర్ బోర్డు ఎల్ఐసీ ఇన్సూరెన్స్ వాళ్లకు అప్పజెప్పడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 31న నిర్వహించే కార్యక్రమానికి పెద్దఎత్తున కార్మికులను తరలించడానికి అన్ని గ్రామాలు తిరుగుతూ మంగళవారం స్టేషన్ ఘన్పూర్ మండలంలో పర్యటించారు. కార్మికుల సమస్యలపై మాట్లాడడానికి శివునిపల్లి కార్మికులను కలిశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీబీఎన్ఆర్కేఎస్ రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనగామ జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అమ్మ రోజు బాబన్న, స్టేషన్ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షుడు మోడబోయిన యాదగిరి, స్టేషన్ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షుడు చింత జోజన్న, గాదే రాజు, గుర్రం శంకర్, గోరింతల మధు, గోరంతర సంపత్, కలకోటి విజయ్, నీల శంకర్, భూసేటి ఎల్లయ్య, ముఖ్య రాజు, మార్బుల్ యూనియన్ అధ్యక్షుడు గాదే స్వామి, కార్మికులు, వివిధ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 3న బీఎన్ఆర్కేఎస్ చలో హైదరాబాద్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఎన్ఆర్కేఎస్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం జయశంకర్ పార్క్ లో మూల వీర నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరి 3న మన బీఎన్ఆర్కేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఐలన్నా పిలుపు మేరకు చలో హైదరాబాద్ రాష్ట్ర కార్మిక శాఖ భవనం ముందు ధర్నా కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేటు కంపెనీలకు అమ్మాలని ప్రయత్నం చేస్తుందన్నారు. భవిష్యత్తులో సంక్షేమ పథకాలు రావని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వెల్ఫేర్ బోర్డును కాపాడుకోవడానికి గ్రామాల నుండి 10 రంగాల భవన నిర్మాణ రంగాల కార్మికులను కదిలించాలని జిల్లా, మండల నాయకులకు పిలుపు ఇచ్చారు. తదనంతరం, జిల్లా అధ్యక్షుడు మూల వీలనర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాళేశ్వరం రాజేందర్, జిల్లా కోశాధికారి జేరిపోతుల భిక్షపతి, వీరు మాట్లాడుతూప్రతి నెల 15న జిల్లా కమిటీ సమావేశం జరగాల్సింది, సంక్రాంతి పండుగ రావటం, తీర్థయాత్రలు ఉండటం వలన అందరి అభిప్రాయం మేరకు 20న జిల్లా సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ధర్నా పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వెంగాల సంపత్, కుందూరి వెంకన్న, ప్రచార కార్యదర్శి కన్నబోయిన శ్రీనివాస్, బోనాల రాజకుమార్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు మొటక సత్యం, ఏనూట్ల సదన్ రావు, చిక్కుడు సాయిలు, టప్పకాని రాజబాబు, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కంకణాల రవీందర్, కృష్ణా, కల్లేబోయిన శంకర్, సాజి శ్రీనివాస్, గోనేల సతీష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ను కలిసిన తొర్రూరు బీజేపీ నాయకులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా తొర్రూరు మండల బీజేపీ నేతలు కలిశారు. ఈటలకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, సీనియర్ నాయకుడు గిరికత్తుల వెంకన్న, బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, బీజేపీ తొర్రూరు రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి దేవరకొండ విష్ణు వర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను బీజేపీ నాయకులు డాక్టర్ కాళీ ప్రసాదరావు పరామర్శించారు. వరికోల్ గ్రామానికి చెందిన ఆకునూరి లక్ష్మీదేవి, స్వాతంత్ర సమరయోధుడు పిట్ట రాయమల్లు, చౌటుపర్తి గ్రామానికి చెందిన పురేళ్ల రాజమ్మల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎరుకుల దివాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలం ఏనుగల్ గ్రామం లో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు అత్త గుండారపు అమృతమ్మ నిన్నటి రోజున మరణించగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజేశ్వర్ రావు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకులు తొర్రి పద్మ, మహిళా మండల అధ్యక్షులు సువర్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి మధుకర్ రావు, మాజీ సర్పంచ్ ఈర్య నాయక్, మసాని భాస్కర్, మహంకాల శ్రీను, కనగంటి మల్లికార్జున్, గడ్డం శేఖరయ్య, భూక్య శ్రీను, బుక్క ప్రభాకర్, బానోత్ కిషన్, గంధం బాలరాజ్, మంద రాజు, గుండం రవి, అన్నం మహేష్, హేమ రాజు, మసాని పూరషోతం, మసాని సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో వరంగల్ సీపీ



**వరంగల్ వాయిస్, దామెర :** నేటి నుంచి ప్రారంభమైన గ్రామ సభల కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం దామెర మండల పరిధిలోగల ఊరుగొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ లో పాల్గోని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సభకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు పరకాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, జనవరి 21, 2025

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూడాలని ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జాక్కు రాజా గౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ నేటి నుంచి 24 వరకు ప్రజా పాలనలో గ్రామసభలు ఉంటాయని, ఈ గ్రామ సభల్లో ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో ఇదివరకు లిస్టులో పేర్లు లేనట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని ఈ పథకాలను ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.

## జాతీయస్థాయిలో తాళ్ల పద్మావతి విద్యార్థుల ప్రతిభ




**వరంగల్ వాయిస్, కాజీపేట :** లక్నోలో జరిగిన జాతీయ స్థాయి టీ-10 క్రికెట్‌లో తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి టీ-10 క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సోమిడి కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఒలింపిడ్ పాఠశాలకు చెందిన అయాన్ నాయక్, శివసాయి రెడ్డి విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నారని తాళ్ల పద్మావతి సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం తెలియజేశారు. అతను ఇద్దరు విద్యార్థుల కృషిని అభినందించారు. ఇది మిగిలిన విద్యార్థులందరికీ నిజమైన ప్రేరణ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాల క్రీడలు, పాఠ్యేతర కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఇది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జలున్నీసా, పాఠశాల పీఈటీలు వికాస్, రమ్య, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## ఏసీపీని కలిసిన గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గట్లకానిపర్తి " గ్రామ అభివృద్ధి కమిటీ " సభ్యులు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పరకాల ఏసీపీ చిర్ర సతీష్ బాబును మంగళవారం కలిసి శాలువాతో సత్కరించారు. కమిటీ ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ రిపోర్ట్ ను ఫైల్ రూపంలో సమర్పించి, వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రజల సహకారంతో " గ్రామ అభివృద్ధి కమిటీ " ద్వారా చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రంథాలయం ఏర్పాటు వంటి వివరాలు ఏసీపీకి వివరించడంతో పాటు, యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్లకుండా 26 గణతంత్ర దినోత్సవం రోజున యువతను ఉద్దేశించి మాట్లాడవలసిందిగా ఏసీపీని గ్రామానికి ఆహ్వానించారు. దీనికి ఏసీపీ సుముఖత వ్యక్తం చేస్తూ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి చేసే స్వచ్ఛంద కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఏసీపీ కమిటీ సభ్యులను ప్రోత్సహించారు. గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా వారధి వరంగల్ వాయిస్




**వరంగల్ వాయిస్, హనుమకొండ, పరకాల :** వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను మంగళవారం పత్రిక ఎడిటర్ గద్దం కేశవ మూర్తి, డెస్క్ ఇంచార్జి గోలిరవి, హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్, జర్నలిస్టులు శ్రీకాంత్ పూజారి విజయకుమార్ ల ఆధ్వర్యంలో గౌడ ఈఎన్ టీ హాస్పిటల్ యాజమాని డాక్టర్ గౌడ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం అమృత చిల్డ్రన్ హాస్పిటల్ యాజమాని డాక్టర్ జి. రమేష్ ఆవిష్కరించారు. అనంతరం పరకాలలో ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ వారిచే సీనియర్ జర్నలిస్ట్ బొజ్జం చొక్కా రావు ఆధ్వర్యంలో ఎర్రం హరిశంకర్, ఎర్రం రామన్న, నాగరాజులు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్న వరంగల్ వాయిస్ దినపత్రిక యాజమన్యాన్ని, సిబ్బందిని అభినందించారు.

### ఎమ్మెల్యే జీఎస్సాఆర్ చేతుల మీదుగా..

**వరంగల్ వాయిస్, గణపురం:** తాజా వార్తలు, సంచలనాల కథనాలతో వరంగల్ వాయిస్ దినపత్రిక తక్కువల కాలంలోనే ఎక్కువ ప్రజాదరణ పొందిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశంలో మంగళవారం స్థానిక వరంగల్ వాయిస్ రిపోర్టర్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ వరంగల్ వాయిస్ క్యాలెండర్ లను అందించగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ ఆవిష్కరించి వరంగల్ వాయిస్ ప్రజాపత్రికగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మండల మహిళ సభ్యురాలు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, శంకర్, శివ శంకర్, నారాయణ, శ్రీనివాస్, రాజయ్య పాల్గొన్నారు.









# త్వరలో మహిళా సమైక్యలకు సోలార్ పవర్ ప్లాంట్లు




■ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వరంగల్ వాయిస్, గణపురం :** మహిళా సమైక్యల ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి అధికంగా ఆదాయాన్నిచ్చే సోలార్ పవర్ ప్లాంట్లు వారికి త్వరలో ఇవ్వబోతున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మండల కేంద్రంలోని స్వర్ణభారతి మండల మహిళా సమైక్య స్థలం వద్ద మంగళవారం మండల సమైక్య అధ్యక్షురాలు విజయ అధ్యక్షతన జరిగిన మహిళా సమైక్య సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జీఎస్ఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మైలారం పుట్ట వద్ద సోలార్ పవర్ ప్లాంట్ కు 60 ఎకరాల భూమిని కేటాయించనున్నట్లు చెప్పారు. ప్లాంటుకు బ్యాంకు రుణం కూడా ఇప్పిస్తానని మండల సమైక్య మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి వెంటనే ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళ సమాఖ్యలకు త్వరలో భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలని కోటీశ్వరుల్ని చేయాలన్న దృఢ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డికి ఉందని అన్నారు. అందులో భాగంగా 33 వృత్తులలో నైపుణ్య శిక్షణ మహిళలకు ఇవ్వనున్నామన్నారు. అలాగే మండల కేంద్రంలో 10 ఏళ్ల క్రితం అర్థాంతరంగా ఆగిన మండల మహిళా సమాఖ్య భవనం నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కావలసిన నిధుల్ని త్వరలోనే మంజూరు చేయించి భవనాన్ని పూర్తి చేయిస్తామన్నారు. ప్రస్తుతం మహిళా సమాఖ్య రూ.2 కోట్లతో నడుస్తున్నందున దానికి రూ.80 కోట్లతో బ్యాంకు లింకేజీ ఇప్పించి సభ్యురాళ్ల అభివృద్ధికి దోహదపడుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య నాయకురాలు ఎం.సారలక్ష్మి, బి.కళావతి, రేణుక డీఆర్డీఓ గోవిందరావు సీసీలు హిమాం బాబా శకుంతలతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆర్.రాజేందర్, డి.శంకర్, వి.నారాయణ, ఎండీ చోటేమియా, ఎం.శివశంకర్, ఎం.రాజయ్య, కె.శ్రీనివాస్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## ■ తహసీల్దార్ కృష్ణవేణికి వినతి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పార్టీలకి అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీయం నాయకులు అన్నారు. మండలంలోని గొల్లచర్ల గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ కృష్ణవేణికి పార్టీ గొల్లచర్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్ పెంచుట, కళ్యాణ లక్ష్మి 1లక్ష రూపాయలు తులం బంగారం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల రూపాయలు, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు, మహిళలకు రూ. 2500, ఇలాంటి అనేక పథకాలు తెలంగాణ ప్రజలందరికీ ఇస్తానని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల మంత్రులను, ఎమ్మెల్యేను, ఎమ్మెల్సీలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గొల్లచర్ల గ్రామ కార్యదర్శి నరిగ ఓదేశ, నాయకులు కొడవండ్ల సైదులు, పెంటిక వెంకట్ రాములు, మేకపోతుల అంజయ్య, దార్ల శ్యామల, మల్లికంటి మల్లయ్య, దేశబోయిన వీరన్న, బొల్లగాని వీరలక్ష్మి, మోటపోతుల ఓదేశా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, కారణాలను వివరించే కరపత్రికను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతా విషయాలకు అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని మండల విద్యాశాఖ అన్నారు. రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు బుధవారం జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నాటు సారాపై దాడులు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నాటు సారా నిర్మూలనకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ అధికారులు చెన్నారావుపేట మండలంలోని జీడిగడ్డ తండాలో విస్తృత తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో రెండు కేసులు నమోదు చేసి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. నర్సంపేట ఎక్సైజ్ నరేష్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై శార్వాణి, వరంగల్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ సొసైటీ కాలనీ స్వశక్తి భవన్ లో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రానివారు, రేషన్ కార్డు రానివారు ఉంటే మళ్లీ అప్లికేషన్ చేసుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు పథకాల గురించి మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ ప్రజలకు వివరించారు. . ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, కూచన రవీందర్, మాదినేని మల్లేశం, బిట్టు శేషు, సిలువేరు రాజు, దేవర ప్రసాద్, వేముల నాగరాజు, ఈటల ఉమా మహేందర్, రేపూడి కిరణ్, మామిడి ముత్తయ్య, ప్రకాష్ అమ్మ, అధికారులు డీఈ రంగారావు, జీడబ్ల్యూఎంసీ టీపీవో నవీన్, ఆర్పీలు చిమ్మని లత, సఫియా, పవిత్ర, ఉమామహేశ్వరి, అనిత, ఉమా, శారద, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సానిటరీ ఇన్ స్పెక్టర్ ధరంసింగ్, జవాన్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బందెల మోహన్ రావుకు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రోటరీ క్లబ్ వరంగల్ శాఖ, స్థాపించి 70 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మంగళవారం ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని రోటరీ క్లబ్ ఫంక్షన్ హాల్లో క్లబ్ సంగర్వగా అందిస్తున్న " ఎక్సలెన్స్ అవార్డు " కు వైద్య రంగం నుంచి డాక్టర్ బందెల మోహన్ రావు రిటైర్డ్ ఆర్ఎం, ఎంజీఎం వరంగల్ వారిని ఎంపిక చేశారు. ఆయన సాధించిన విజయాలకు గుర్తింపుగా, వారు ఎంచుకున్న మార్గంలో వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి నందుకుగాను, నిబద్ధతతో,అంకిత భావంతో కూడిన వారి వైద్య సేవలకు గాను ఘనంగా సన్మానించి సర్టిఫికెట్ అఫ్ ఎక్సలెన్స్" అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం కురవెల్ల రాజగోపాల్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా వంగల రమేష్, విశిష్ట అతిథిగా డాక్టర్ శరత్ బాబు, ప్రముఖ నేత్ర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సదస్సు సన్నాహక సమావేశం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న హరితహోటల్ లో నిర్వహించే 'స్థానిక సంస్థల ఎన్నికలు – బీసీల పాత్ర (రిజర్వేషన్లు) సదస్సు సన్నాహక సమావేశం మంగళవారం హోటల్ అశోకలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షుడిగా డాక్టర్ రమేష్ కూరపాటి వ్యవహరించారు. ముందుగా వేదికపైకి అతిథులను డాక్టర్ కె.వీరస్వామి ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీలంతా ఏకమైతే అధికారాన్నిసులభంగా చేపట్టవచ్చన్నారు. నూటికి 70 శాతంగా ఉన్న బీసీలు ఈ 78 ఏళ్లలో పూర్తిగా అధికారాన్ని కోల్పోయారన్నారు. బీసీలకు దక్కాల్సిన ఫలాలన్నీ అగ్ర కులాల వారు హస్తగతం చేసుకొన్నారన్నారు. ఇప్పటికైనా సోయి తెచ్చుకొని అందరూ ఏకమై వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వు అయిన సీట్లు మినహాయించి మిగతా వాటిల్లో పూర్తిగా బీసీలే పోటీ చేసి గెలవాలన్నారు. ఈ సదస్సును ఎక్కువ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. బీసీ ఇంటెలెక్చ్వెరల్ ఫోరం నాయకుడు రాములు, దారం జనార్ధన్ తో పాటు వచ్చే టీచర్ ఎమ్మెల్సీ కోసం పోటీ చేస్తున్న సుందర్ రాజా యాదవ్, డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ ఎల్. వెంకటస్వామి హాజరయ్యారు. మొత్తం ప్రజాసంఘాలు, ప్రొఫెసర్లు, లాయర్లు, డాక్టర్లు, టీచర్లు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలతో స్నేహభావం

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పని ఒత్తిడితో ఉండే పోలీస్ ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా పోలీస్ వార్షిక క్రీడలను ప్రారంభించారు. ఎస్పీ స్వయంగా క్రీడలను ఆడి పోలీస్ క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో గత సంవత్సరం పోలీసుల పనితీరు బాగుందని, మూడు రోజుల పాటు పోలీసులు క్రీడలను ఆడి ప్రశాంతంగా ఉండాలని కోరారు. ఆటలలో గెలుపోటములు సహజమని, క్రీడల ముగింపు రోజున గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ పోలీస్ క్రీడల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల పోలీసులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, దామెర :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు వివిధ తరగతుల సబ్జెక్ట్ టీచర్స్ గా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఎం.శివ గణేష్, ఎంఈఓగా ఏ.గణేష్, డీఈఓగా ఎం.మనోజ్ఞ, ఆర్జేడీగా డి.విష్ణువర్ధన్, కలెక్టర్గ గా వి.నాగశ్రీ, అడిషనల్ కలెక్టర్ గా సీహెచ్ మేఘన వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి లావత్ రాజేష్ కుమార్, ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, రవీందర్, రమేష్, సృజన, రుక్మిణి, శ్రీలత, మాధవి పాల్గొన్నారు.

## పదో తరగతి హిందీ అభ్యాస దీపిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుకొండ :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం ఆధ్వర్యంలో హిందీ భాషా పండితులు రూపొందించిన హిందీ అభ్యాస దీపికను మంగళవారం హనుమకొండలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో డి.వాసంతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఎంవో కె. శ్రీనివాసరెడ్డి, హనుమకొండ ఎం.ఈ.ఓ నెహ్రూ నాయక్, కాజీపేట ఎంఈఓ మనోజ్ కుమార్, డీసీఈబీ జాయింట్ సెక్రటరీ జి.ప్రసన్నకుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు, అభ్యాస దీపిక సంపాదకులు ఎస్.కె. గౌస్ పాషా, సభ్యులు ఆర్.లక్ష్మణ్ సుధాకర్, రఫీక బేగం, హిందీ ఉపాధ్యాయులు ఆదినారాయణ, చక్రు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందీ అభ్యాస దీపిక రావడానికి విశేషంగా కృషి చేసిన హిందీ భాష ఉపాధ్యాయులు ఎస్.కె .గౌస్ పాషాను డీఈవో వాసంతి సన్మానించారు.

## ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ, ఆత్మీయ భరోసాపై గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ కార్యదర్శి సభలో లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. సభలో కొంత మంది గ్రామస్థులు ఎదురు తిరగడంతో పాటు, అధికారులను నిలదీశారు. దీంతో సభలో కొంత అలజడి నెలకొంది. అనంతరం సభ సజావుగానే కొనసాగింది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వస్తాయని ఎవరూ అధైర్య పడద్దని స్థానిక కాంగ్రెస్ నేతలు భిక్షపతి, మహేందర్ ప్రజలకు తెలిపారు. ప్రభుత్వ పథకాల నిర్వాహణ నిరంతర ప్రక్రియ అని అన్నారు. స్థానిక కార్యదర్శి మోహినొద్దీన్, టెక్నీకల్ అసిస్టెంట్ అన్వేష, జూనియర్ అసిస్టెంట్ కల్పన, తదితర గ్రామాల కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న సుమారు 17541 ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, గత ప్రభుత్వం విడుదల చేసిన పీఆర్సీ ఏడు నెలల ఏరియర్స్ ను తక్షణమే చెల్లించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలో అవుతున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం లేదని వెంటనే పరిష్కరించాలని, వెంటనే కొత్త జీవో విడుదల చేసి వేతనాలు పెంచాలన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి ఉపాధ్యాయ దంపతుల పాలాభిషేకం చేశారు. జీవో 317 ద్వారా 2021 డిసెంబర్ లో వేరువేరు జిల్లాలకు బదిలీ అయ్యారు. గడిచిన మూడు సంవత్సరాలుగా భర్త ఒక జిల్లాలో భార్య మరో జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. జీవో 243 ద్వారా విడిపోయిన ఈ కుటుంబాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిపింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు సోమవారం వెలువడ్డాయి. విడిపోయిన కుటుంబాలను కలిపినందుకు కృతజ్ఞతగా బదిలీలు పొందిన ఉపాధ్యాయ దంపతుల కుటుంబాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం నిర్వహించారు.


## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని కోమల్ల గ్రామనికి చెందిన వల్లాల సుశీల (80) అనే వృద్ధురాలు మంగళవారం మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పద్మశాలి సంఘం నాయకులు పరామర్శించి మృతదేవానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మాజీ సర్పంచ్ వల్లాల అశోక్ ను ఓదార్చారు. పరామర్శించిన వారిలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు రాపోలు రామ్మూర్తి, మండల నాయకులు వల్లాల ఉపేందర్,పెంట సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ➲ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 118 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. రైతును రాజును చేయాలనే సంకల్పంతోనే రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా పథకాలతో ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భగవాన్ రెడ్డి, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు డాక్టర్ మురళీ నాయక్, ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## నిజమైన పేదలకు అన్యాయం

### బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సన్నత్ పటేల్



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని అలియాబాద్ గ్రామంలో 123 మంది లబ్ధిదారులకు ఇందిర ఇండ్లు మంజూరు కాగా, మంగళవారం నిర్వహించిన గ్రామసభలో 76 మంది పేరు లేకపోవడంతో గ్రామంలోని నిరుపేదలైన ప్రజలు లేక పోవడం సన్నత్ పటేల్ ఖండించారు. ఎక్కడో సొంత ఇండ్లు ఉండి గ్రామానికి దూరంగా ఉంటున్న వారి పేర్లు రావడంతో గ్రామంలో నిలువ నీడలేని వారికి ఇండ్లలో పేరు లేకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఒకే కుటంబంలోని ఇద్దరి పేర్లు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేనివారికి మొదటగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇందిర కమిటీలు కావాలనే నిరుపేదలకు ఇవ్వకుండా తమ అనుచరులకే ఇస్తూ గ్రామ ప్రజలకు అన్యాయం చేస్తుందని సన్నత్ పటేల్ అన్నారు. ఇప్పటికైనా నిరుపేదలను గుర్తించి ఇండ్లు సాంక్షన్ చేయాలన్నారు.

## ఆశాల 10 కిలోమీటర్ల పాదయాత్ర




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించారు. పాదయాత్రను సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర భీమారం కాకతీయ యూనివర్సిటీ నయీంనగర్ పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ సెంటర్ నక్కల గుట్ట అదాలత్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకొని గంటపాటు కలెక్టరేట్ ఎదుట బయట నుంచి ధర్నా చేశారు. లోపటికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి, మెట్టు రవి, ఆశా యూనియన్ సీఐటీయూ నాయకులు కె.పద్మ, యాకూబీ, రజిత, సూర్యకళ, సంధ్య, ఈ.శోభ, పద్మ, పుతిలీ, సీహెచ్ శ్రీవాణి, రమ, లీల, సుకన్య, శ్రీలతల, వందలాది మంది ఆశాలు పాల్గొన్నారు.

## వాటర్ పైప్ లైన్ ఏర్పాటు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లి పరిధిలోని ఎస్ డీడీ కాలనీ కమ్యూనిటీ పార్కులలో వాటర్ పైప్ లైన్ లేక పోవడంతో పార్క్ లోని పచ్చని చెట్లు, పచ్చని గ్రాస్ ఎండకు ఎండిపోతున్నడంతో ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో శాశ్వత వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. ఎస్.డి.డి కాలనీ కమ్యూనిటీ పార్క్ లో చుట్టూ 300 మీటర్లతో శాశ్వత వాటర్ పైప్ లైన్, మధ్యమధ్యలో గేటు వాల్స్ ఏర్పాటు చేసి పనులు మొదలుపెట్టడం జరిగింది. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వాలు చెప్తున్నా కానీ అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరమని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి.డి కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు పొన్నోజు వీరబ్రహ్మాచారి, కోశాధికారి గూడూరు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు తంగళ్లపల్లి శంకరాచారి, సంయుక్త కార్యదర్శి రొయ్యల సత్యం, రాంపల్లి రాజా ప్రభు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్ట్ సంఘం నేతలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఇటీవల నూతనంగా నియమితులైన టీయూడబ్ల్యూజే హెచ్-143 అర్బన్ కమిటీ నాయకులు మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అర్బన్ కమిటీ నాయకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గాడిపెల్లి శేఖర్, అర్బన్ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఇరుకుల కిరణ్ కుమార్, అమ్మటి వెంకన్న, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్యదర్శి బండి రాజ్ కుమార్, సభ్యులు ఆకుల నవీన్, సీనియర్ జర్నలిస్టులు గౌస్ పాషా, సత్యం పాల్గొన్నారు.

# గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొందరికి నూతనంగా రేషన్ కార్డులు మంజూరయ్యాయని, రేషన్ కార్డులు రానివారికి రేషన్ కార్డులో కుటుంబ సభ్యులను చేర్పించడానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అవకాశం ఇచ్చినందున అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ మరుపల్ల రవి అన్నారు. మంగళవారం డివిజన్ లోని సీఆర్సీ భవన్ లో గ్రామ సభ జరిగిన దానిలో కార్పొరేటర్ మరుపల్ల రవి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారుల దగ్గర నుండి దరఖాస్తులు తీసుకొని గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావు, గ్రామసభ పనితీరును పరిశీలించినారు గ్రామ సభలో మున్సిపల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి క్లస్టర్ ఆఫీసర్ కె అనిల్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రెటరీ శంకర్ ఏఈఓ చంద్రకాంత్ బిల్ కలెక్టర్ పి.రాజ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ అక్తర్, బత్తిని అఖిల్, పాల కుమారస్వామి, గడ్డం స్రవంతి, ఎండీ నసీమాలు మాట్లాడారు. రేషన్ కార్డులు కావాలని రేషన్ కార్డులో తమ కుటుంబ సభ్యులను చేర్చాలని ఇందిరమ్మ ఇండ్లు కావాలని 750 మంది దరఖాస్తు లు చేసుకున్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
మంగళవారం 21 జనవరి 2025 7

# గోపీచంద్ సినిమా కోసం నలుగురు డైరెక్టర్లు

టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్–లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.





## హైదరాబాద్ సీపీకి మళ్లీ ఫిర్యాదు..

బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిరదని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పానంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు.



## బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి



## ఏసుబాయిగా రష్మిక



పుష్ప ప్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి నాగచైతన్య

టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- గ్రామ సభల్లోనే ఎంపిక
- కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదాను గ్రామ సభ




ఆమోదం పొందిన తరువాత అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తుందన్నారు. ముసాయిదాలో పేర్లు లేనివారు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్పీఓ గంగ భవాని, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా, ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రెస్ క్లబ్ అంకురార్పణ

## 21 మందితో అడహాక్ కమిటీ ఏర్పాటు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ ప్రెస్ క్లబ్ అంకురార్పన జరిగింది. తూర్పు నియోజకవర్గంలోని మ్యూజికల్ గార్డెన్ లో మంగళవారం వరంగల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటునకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ తూర్పులో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు హాజరయ్యారు. అనంతరం సభ్యుల అభిప్రాయాలను తీసుకొని ఏక గ్రీవ తీర్మాణాలను ఆమోదించారు. ఈ సందర్భంగా 21 మందితో అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో పాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడిన ఆరుగురు కమిటీ సభ్యులను ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమించారు. అడహాక్ కమిటీ సభ్యులుగా బుదారపు శ్రీనివాస్, సంగోజు రవి, గుల్షన్, జక్కుల విజయ్ కుమార్, సదాశివుడు, కూర్ణ వెంకన్న, జన్ను స్వామీ, తౌటు కామేశ్వర్, కోరుకొప్పుల నరేందర్, పెరుమాండ్ల మధుసూదన్, బండి రవి, మట్ట దుర్గాప్రసాద్, బొట్ల ప్రశాంత్, నీలం శివ, కోమాకుల సత్యం, కందుల శ్రీధర్, కర్పనస్వామి చిన్నబాబు, తరాల రవితేజ, మిట్టా నవనీత్, తాటిపెల్లి నరేష్, కందికొండ మోహన్ నియమితులయ్యారు. అదే విధంగా ఎక్స్ అఫీషియో సభ్యులుగా నయీమ్ పాషా, పెద్దపల్లి వరప్రసాద్, బాలవారి విజయ్ రాజ్, వొలిశెట్టి సుధాకర్, కమటం వేణుగోపాల్, వీరగోని హరీష్ ను ఎంపిక చేశారు. త్వరలోనే కార్యాచరణను రూపొందించనున్నట్లు ప్రకటించారు.

# ఇది నిరంతర ప్రక్రియ..

- సంక్షేమ పథకాలపై అపోహలొద్దు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- 11, 47, 61 వ డివిజన్ లలో వార్డు సభలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 11 వ డివిజన్ పోతన ఆడిటోరియంలో జరిగిన వార్డ్ సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అపోహలొద్దన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకే వార్డ్ సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



అధికారులు సమన్వయంతో లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంబత్ యాదవ్, మొహమ్మద్ సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, గోల్కొండ సాంబయ్య, సయ్యద్ అజ్గర్, సృజన్, కమల్, శివ ఎం.సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### 47, 61 వ డివిజన్లలో..

కాజీపేటలోని 47, 61 వ డివిజన్ లలో ఏర్పాటు చేసిన వార్డ్ సభల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శ్రీ రజాలి, జక్కుల రవీందర్, 47 డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, 61 డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, మొహమ్మద్ అంకుష్, సాగరిక, గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మానస, మధు, ఇప్పా శ్రీకాంత్, మైసరపు సిరియల్, లారెన్స్, సిల్వర్ విజయభాస్కర్, దొంగల కుమారస్వామి, గరిగే శివ భానుచందర్, మొహమ్మద్ గౌస్, లింగమూర్తి, రాజు, గోపి, రమేష్, బబ్లు, బుసపాక శ్రీనివాస్, దారుల రాజ్ కుమార్, బిడారి రాజేందర్, పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి, రేవతి, లహరి, వెంకట స్వామి, శ్రవణ్, సారంగం, భద్రయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించాలి

## వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు



**వరంగల్ వాయిస్, గిరి ప్రసాద్ నగర్ :** బస్తీ దావఖాన సిబ్బంది సమయపాలన పాటించాలని వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు సూచించారు. మంగళవారం గిరి ప్రసాద్ నగర్ బస్తీ దావఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు. ముక్కు కారడం, అస్తమ, శ్వాసకోశ వ్యాధులు, హార్ట్ ఎటాక్స్, చర్మ సంబంధిత వ్యాధుల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్.మోహన్ సింగ్, బస్తీ దావఖాన వైద్యాధికారి, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను.. ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీసీపీ రవీందర్ తో కలసి అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.




ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### గ్రామ సభలో కలెక్టర్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై మంగళవారం నల్లబెల్లి మండలం రెలకుంట, హర్షణపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పీ సీఈవో రాంరెడ్డి, స్థానిక తహసీల్దార్ కృష్ణ, మండల ప్రత్యేక అధికారి, సీపీఓ గోవిందరాజన్, సంబంధిత అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com